అధ్యాపకుడికి మాజీ మంత్రి సన్మానం

అధ్యాపకుడిని సన్మానిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి టౌన్, డిసెంబర్ 10: మండలంలోని చందా పూల్‌కు చెందిన అని తేష్ కుమార్ టీజీపీఎస్సీ విడుదల చేసిన జనరల్ జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో తెలుగు సబ్జెక్టులో గెజిటెడ్ లెక్చరర్ ఉద్యోగం సాధించాడు. అదేవిధంగా నాలుగు నెలల కిందట వెలుబడిన గురుకుల ఫలితాల్లో ఎంపికై జూనియర్ లెక్చరర్‌గా పెద్దమందడి ట్రైబల్ కళా శాలలో విధులు నిర్వహిస్తున్నాడు. అనిల్‌కుమార్ టీఎస్ఐఆర్‌టీ, యూజీసీ నెట్, జేఆర్ఎఫ్ సాధించి సమకాలిన తెలంగాణ గజల్ ఒక పరిశీలన 2000-2020 అంశంపై ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేస్తున్నాడు. మరో సారి లెక్చరర్ ఉద్యోగం సాధించిన అని తేష్‌కుమార్‌ను మంగళవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు చిట్యాల రాము, ఉపాధ్యక్షులు కురుమూర్తి, హేమంత్ ముదిరాజ్, సూర్యవంశం గిరి, నాగరాజు, వెంకటేశ్, నర్సింహ, తవేరా శ్రీను, తోట శ్రీను తదితరులు ఉన్నారు.

'నవోదయ'ను దేవరకద్రలో ఏర్పాటు చేయాలి

- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మదనాపురం, డిసెంబర్ 10: ఇటీవల కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి 7 నవోదయ పాఠశాలలను మంజూరు చేసిందని, అందుకు స్వాగతిస్తున్నామని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 2019 మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, తాను కేంద్ర మంత్రిని కలిసి దేవరకద్ర నియోజకవర్గంలో నవోదయ పాఠశాల ఏర్పాటు చేయాలని లెటర్లు ఇచ్చామని గుర్తు చేశారు. ఆ తర్వాత అనేకమార్లు కేంద్ర మంత్రికి గుర్తు చేస్తూ వచ్చామని చెప్పారు. మా ప్రయత్నం, మా కృషి వల్లే ఈరోజు నవోదయ పాఠశాల మంజూరైందని తెలిపారు. ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి మా ప్రయత్నాన్ని గుర్తించి దేవరకద్ర నియోజకవర్గంలో నవోదయ పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. దేవరకద్ర నియోజకవర్గంలో నవోదయ పాఠశాల ఏర్పాటుకు కావాల్సినంత స్థలం ఉందని చెప్పారు. మన ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఒక్కటే నవోదయ ఉందని, మరొకటి వస్తే చాలామంది విద్యార్థులకు మెరుగైన విద్యను అందించిన వారమవుతామని భావించి అప్పటి నుంచి ప్రయత్నించామని.. మా ప్రయత్న ఫలితమే ఈ రోజు పాఠశాల వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కొత్త కోట మండల నాయకులు పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్షలకు ఏర్పాట్లు: కలెక్టర్ సంతోష్

గద్వాల, డిసెంబర్ 10: గ్రూప్-2 పరీక్షలు ఈనెల 15, 16తేదీల్లో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ సంతోష్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-2 పరీక్షలను రెండు రోజుల పాటు నాలుగు దఫాలుగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12:30గంటల వరకు, మధ్యాహ్నం 3గంటల నుంచి 5:30 గంటల వరకు రెండు సెషన్లల్లో రెండు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షరాసే అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి గంటముందు చేరుకోవాలన్నారు. అనంతరం గేట్లను మూసివేయనున్నట్లు పేర్కొన్నారు. డిసెంబర్ 15న ఉదయం 10గంటల నుంచి 12:30గంటల వరకు పేపర్-1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్, మధ్యాహ్నం 3గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్-2 హిస్టరీ, పాలిటీ అండ్ సొసైటీ డిసెంబర్16న ఉదయం 10గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్-3 ఎకానమీ అండ్ డెవలప్‌మెంట్, మధ్యాహ్నం 30గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్-4 తెలంగాణ మూవ్‌మెంట్ అండ్ స్టేట్ ఫార్మేషన్ పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరుకావాలని తెలిపారు. ఆలస్యమైన వారికి ఎట్టి పరిస్థితుల్లో పరీక్ష హాల్లోకి అనుమతించబడదని చెప్పారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లాలో 28 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం 9,610మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్‌సైట్ నుంచి తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకొని, దానిపై తాజా పాస్‌ఫోటోలను అతికించుకోవాలని, పరీక్షా కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్స్, చేతి గడియారాలు అనుమతించబడవని తెలిపారు. అభ్యర్థులు హాల్‌టికెట్‌తోపాటు బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్‌తోపాటు ప్రభుత్వం జారీ చేసిన ఒరిజినల్ ఐడీ కార్డుతో పరీక్షా కేంద్రానికి వెళ్లాలని సూచించారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్

- జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారి ప్రియాంక

మాట్లాడుతున్న ఎంప్లాయ్‌మెంట్ అధికారిణి ప్రియాంక

గట్టు, డిసెంబర్ 10: ఉజ్వల భవిష్యత్ ఏర్పడడానికి చదువే ముఖ్యమని భావించి ముందుకు సాగాలని జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారి ప్రియాంక స్పష్టం చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మాచర్ల జెడ్పీహెచ్‌ఎస్‌ను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు చదువుల ప్రగతిపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ.. విద్యార్థులు సమయాన్ని వృథా చేసుకోకుండా చదువుపైనే దృష్టి పెట్టాలన్నారు. మంచి ఫలితాలు సాధించడానికి కింది తరగతులు ముఖ్యమనే విషయాన్ని మరువొద్దన్నారు. ప్రతి సబ్జెక్టుపై దృష్టి సారించి మంచి ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో డీసీపీవో నర్సింహులు, ఎంఈవో నల్లా రెడ్డి, హెచ్ఎం వెంకటేశ్వర్లు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **SIRAJ UNNISA** W/o **LATE ABDUL NABI**, Age 82 years, Occ: House wife, shall hence forth be known as **SIRAJ NABI** W/o **LATE ABDUL NABI**, H.No. 12-73, Station Road, Kothakota town (M), Wanaparthy Dist. Purpose of correction for renewal of **Passport No. H4365816, Cell: 9440416680.**

CHANGE OF NAME

I, **MOHAMMED ABDUL HAMEED** S/o **MOHAMMED KHAJA,** R/o H.No. 5-7-30/1/C, Masdoos Nagar Maha bubnagar Town & Dist., My old name is **ABDUL HAMEED** S/o **MOHAMMED KHAJA,** I have Changed my name as **MOHAMMED ABDUL HAMEED** S/o **MOHAMMED KHAJA.**

WANTED

★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338976-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములలో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి

- బీఆర్ఎస్వీ జిల్లానేత కుర్వ పల్లయ్య
- తెలంగాణతల్లి విగ్రహానికి క్షీరాభిషేకం



జిల్లాకేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అయిజ, డిసెంబర్ 10 : తెలంగాణ తల్లి రూపం మార్చి కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించిన సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణద్రోహిగా చరిత్రలో నిలిచిపోతారని బీఆర్ఎస్వీ జిల్లానేత కుర్వపల్లయ్య అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మంగళవారం పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో తెలంగాణతల్లి విగ్రహానికి నియోజకవర్గ మహిళా సీనియర్ నాయకురాలు ప్రేమలతతో కలిసి ఆయన క్షీరాభిషేకం చేశారు. తెలంగాణ ప్రజల అస్తిత్వం, ఆకాంక్షలను కాలరాస్తే కాంగ్రెస్‌కు నూకలు చెల్లినట్లేనని, సీఎం రేవంత్‌రెడ్డికి పుట్టగతులుల్లేకుండా కొట్టుకుపోతాయన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మద్దిలేటి, జోగులాంబ ఆలయ మాజీ ధర్మకర్త రమేశ్‌బాబు, బీఆర్ఎస్వీ పట్టణాధ్యక్షుడు మాల వీరేశ్, మాజీ అధ్యక్షుడు కుర్వ విజేశ్, భీందాస్, ముక్తర్, నర్సింహులు, మైబు, రాజు పాల్గొన్నారు.

తెలంగాణ మహిళల మనోభావాలు దెబ్బ తీశారు

గద్వాల, డిసెంబర్10: తెలంగాణ తల్లి విగ్రహంలోని బతుకమ్మను తొలగించి యావత్ తెలంగాణ మహిళల మనోభావాలు సీఎం రేవంత్‌రెడ్డి దెబ్బతీశారని, మనోభావాలు దెబ్బతీస్తూ మహిళా అభివృద్ధి కోసం మా ప్రభుత్వం పాటుపడుతున్నదని అనడానికి సీఎంకు నోరు ఎలా వచ్చిందని బీఆర్ఎస్ నాయకురాలు, గట్టు మాజీ జెడ్పీటీసీ బాసు శ్యామల ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహానికి నిరసనగా.. మంగళవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ హయాంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బాసు శ్యామల మాట్లాడారు. రేవంత్‌రెడ్డి మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చాక తన ప్రవర్తన మారడం లేదని మండిపడ్డారు. నాడు సోనియాగాంధీని తెలంగాణ బలిదేవత అని.. నేడు సోనియాగాంధీ పుట్టిన రోజు వేడుకలు చేయడం సిగ్గుగా అని పిస్తలేదా అని ప్రశ్నించారు. తెలంగాణ చరిత్ర మార్చాలను కోవడం ముఖ్యమంత్రి మూర్ఖత్వమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బస్వరాజ్, శేఖర్‌నాయుడు, రాములు, రాజు, తిరుమలేశ్, ముని మౌర్య, మక్బూల్, గోవర్ధన్, శ్రీను, జస్వంత్, ఆంజనేయులు, రమేశ్, కామేశ్, గంగాధర్, శివ, రమేశ్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అయిజలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

తెలంగాణ తల్లి ముద్దు.. కాంగ్రెస్ తల్లి వద్దు

ఖిల్లా ఘనపురం, డిసెంబర్ 10: తెలంగాణ తల్లి ముద్దు.. కాంగ్రెస్ తల్లి వద్దు అని బీఆర్ఎస్వీ రాష్ట్ర సంచాలకుడు అమరేందర్, జిల్లా ఇన్‌చార్జి శివయాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్వీ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు మహేశ్, శివప్ర సాదోడ్, లక్ష్మణ్‌గౌడ్, ఆంజనేయులు, గోపాల్ వంశీ తదితరులు ఉన్నారు.

అమరచింత మండలంలో..

అమరచింత, డిసెంబర్ 10: మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్, తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో మంగళవారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నర్సింహులు గౌడ్, ప్రధాన కార్యదర్శి చిన్న బాలరాజు, తెలంగాణ జాగృతి మక్తల్ నియోజకవర్గ అధ్యక్షుడు సయ్యద్ కలాంపాషా ఉన్నారు.

అమరచింతలో తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఖిల్లాలో తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్వీ నేతలు

విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలి

- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, డిసెంబర్ 10: ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల ప్రిన్సిపాళ్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నిత్యం విద్యార్థులను మోటివేషన్ చేసేందుకు కొంత సమయాన్ని కేటాయించాలని, శారీరకంగా, మానసికంగా, ధృడంగా ఉండేందుకు క్రీడలకు ప్రత్యేక సమయం కేటాయించాలన్నారు. నిత్యం ఆందోళనలో ఉండి, డిప్రెషన్‌కు గురయ్యే విద్యార్థులను గుర్తించేందుకు ప్రత్యేకంగా ముగ్గురు అధ్యాపకులను నియమించాలని చెప్పారు. వారికి సైకాలజీస్ట్‌ల ద్వారా మానసిక స్థైర్యం పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గెలుపోటములు విద్యార్థులు అంగీకరించే విధంగా వారి మానసిక స్థితిని మలిచే బాధ్యత అధ్యాపకులు తీసుకోవాలని, తద్వారా విద్యార్థుల ఆత్మహత్యలను నివారించవచ్చన్నారు. ఆరోగ్య సమస్యల కోసం 14416, బాలల సమస్యల గురించి నివేదించడానికి 1098 టోల్ ఫ్రీ హెల్ప్ నెంబర్లను విని యోగించుకోవాలన్నారు. విద్యాసంస్థల యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని, హాస్టల్ విద్యార్థులకు అందించే ఆహార విషయంలో ముందుగా సూపర్‌వైజర్లు తిని తర్వాత విద్యార్థులకు వడ్డించాలని, హాస్టళ్లకు వచ్చినప్పుడు మెస్ కమిటీ సభ్యులు విద్యార్థుల ఆధ్వర్యంలోనే సరుకులను తెచ్చుకోవాలని, స్టాక్ రిజిస్టర్‌ను మెయింటెన్ చేయాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు, ఇంటర్ విద్యాధికారి అంజయ్య, దవాఖాన సూపరింటెండెంట్ రంగారావు, అన్ని కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఇతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

కట్టుదిట్టమైన భద్రతలో ఈవీఎం గోదాం

జిల్లా కేంద్రంలోని ఈవీఎంల గోదాం కట్టుదిట్టమైన భద్రత మధ్య ఉందని కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం వెనుకున్న ఈవీఎం, వీవీప్యాట్ గోదాంను త్రైమాసిక తనిఖీలో భాగంగా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్ల భద్రతకు చేసిన ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల భద్రతా వ్యవస్థను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీప్యాట్ గోదాంను తనిఖీ చేసిన సమగ్ర నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మూడు నెలల కోసారి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తాసీల్దార్ రమేశ్‌రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కుమారస్వామి, పరమేశ్వరాచారి, బాలరాజు, వేణాచారి, జమీల్ తదితరులు ఉన్నారు.

ఈవీఎం గోదాంను పరిశీలిస్తున్న కలెక్టర్, అధికారులు

మానవ హక్కుల రక్షణ తోనే మెరుగైన సమాజం

- వనపర్తి జడ్జి రజిని

వనపర్తి టౌన్, డిసెంబర్ 10: మానవ హక్కుల రక్షణతోనే మెరుగైన సమాజం రూపుదిద్దుకుంటుందని జిల్లా న్యాయ సేవా ధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి రజిని అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పీజీ కళాశాల, పెద్దమందడిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మానహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. లోక్ అదాలత్ సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత న్యాయ సేవలు అమలవుతున్నాయని.. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. న్యాయ సేవలు పొందేందుకు ప్రత్యేకంగా 15100 టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు సమాజహితానికి ఉపయోపడే చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే శిక్షకు అర్హులవుతారని వివరించారు. ఆశించిన లక్ష్యసాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు. అదే విధంగా పెద్దమందడి మండల కేంద్రంలోని విద్యార్థులతో ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో సఖి కేంద్రం కార్య నిర్వహకురాలు కవిత, కళాశాల ప్రిన్సిపాల్ భగవంతరెడ్డి, అధ్యాపకులు ఖాజామోహినుద్దీన్, బాలేశ్వరి, శివాదిత్య, న్యాయవాది కృష్ణయ్య, ఎంఈవో విష్ణు, హెచ్ఎం శాంతన్న, ఉపాధ్యాయులు శ్రీధర్, బద్రునాయక్, బాలాజీ, మన్నెం యాదవ్, మల్లికార్జున్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

పీజీ కళాశాలలో అవగాహన కల్పిస్తున్న జడ్జి రజిని



పెద్దమందడిలో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

బస్టాండ్‌లో బస్సు ఆపరెందుకు?

బస్టాండ్‌లోకి రాకుండా వెళ్తున్న బస్సు

వడ్డేపల్లి, డిసెంబర్ 10 : శాంతినగర్‌లోని బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సులు నిలపకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని కేవీపీఎస్ రాష్ట్ర నాయకుడు పరం జ్యోతి మంగళవారం అన్నారు. ముఖ్యంగా టీఎస్33టి 2648 నెంబర్ బస్సు బస్టాండ్‌లో ప్రయాణికులు ఉన్నప్పటికీ రావడంలేదని, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

ప్రతిభను వెలికితీసేందుకే క్రీడలు

మదనాపురం, డిసెంబర్ 10: పల్లెప్రాంత క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకే రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నదని మార్కెట్ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్ అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ ఆవరణలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను మార్కెట్ చైర్మన్ మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో తాసీల్దార్ అబ్రహం లింకన్, ఎంపీడీవో ప్రసన్నకుమారి, ఎంఈవో ఫారుక్ హుస్సేన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

మదనాపురం పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

న్యాయ సేవలను వినియోగించుకోవాలి

వనపర్తి టౌన్, డిసెంబర్ 10: ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత పేర్కొన్నారు. మంగళవారం కోర్టు ఆవరణంలో ఉచిత న్యాయ సేవల వాల్‌పోస్టర్‌ను జడ్జీలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ల్యాండ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 15100కు కాల్ చేస్తే సంబంధిత జిల్లా అధికారి లేదా తాలుకా న్యాయ సేవాధికార సమితి న్యాయవాదులు ఫోన్ ద్వారా అందుబాటులో ఉంటారని చెప్పారు. ఫోన్ నెంబర్ 2202250 ఫ్లెక్సీ బోర్డులను విడుదల చేశారు. బస్టాండ్, రైల్వే స్టేషన్లు, స్కూల్, కళాశాలలు, మార్కెట్ స్థలాలు, జనాభా ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఫ్లెక్సీ బోర్డులను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్జీలు రజిని, రవికుమార్, జానకి, న్యాయవాదులు బాలనాగయ్య, ఉత్తరయ్య, రాంధూళి ఉన్నారు.

వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న జడ్జీలు

కేజీబీవీని పునఃప్రారంభించడంపై విమర్శలు

గద్వాల అర్బన్, డిసెంబర్ 10 : జిల్లాలోని కేటీదొడ్డిలో నూతనంగా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను నిర్మించారు. ఇటీవల అమిస్తాపూల్‌లో రైతుపండుగ సభా వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు. కానీ అందుకు భిన్నంగా వినూత్నరీతిలో విద్యాశాఖ అధికారులు ఎవరూ లేకుండా మంగళవారం మార్కెట్‌యార్డ్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యేవర్గం నాయకులు ప్రారంభించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తున్నాయి. మరో సారి పాఠశాల పునఃప్రారంభోత్సవం చేయడం వెనక దాగిఉన్న కుట్ర ఏమిటని మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ వర్గం నాయకులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. సీఎం ప్రారంభించారు కదా.. మళ్లీ ప్రారంభించాలా అన్న విధంగా సామాజిక మాధ్యమాల్లో రెండువర్గాల నాయకులు మధ్య పోస్టులు వైరల్ అవుతున్నాయి. కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీలోని రెండువర్గాల మధ్య విబేధాలు తీవ్ర స్థాయిలో ముదురాయి. ఎమ్మెల్యే, మాజీ జెడ్పీచైర్‌పర్సన్ వర్గానికి అసలే పొసకడం లేదు. కాంగ్రెస్ నాయకులం.. మేము.. లేదు.. లేదు.. కాంగ్రెస్ నాయకులు మేము అంటూ ఒకరు వీడియ ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. ఈ మధ్య యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడి గెలుపు అనంతరం బైక్‌ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ వర్గం ఒకటే ర్యాలీ నిర్వహించి అనంతరం నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ సభ్యులను సన్మానించారు. కార్యక్రమానికి ఎంపీ మల్లు రవి పాల్గొన్నా.. ఎమ్మెల్యే వర్గం వారు మాత్రం పాల్గొనలేదు. కాంగ్రెస్‌లో ఉన్న వర్గ విభేదాల వల్ల గద్వాల అభివృద్ధి కుంటు పడుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కేజీబీవీనిప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వర్గం, మార్కెట్‌యార్డ్ కమిటీ చైర్మన్

జిల్లాలో పోలింగ్ కేంద్రాల గుర్తింపు

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

వనపర్తి టౌన్, డిసెంబర్ 10: గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం జిల్లాలో 2366 పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలపై జిల్లాస్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో రెవెన్యూ కలెక్టర్ చాంబర్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 260 పంచాయతీల్లోని 2366 వార్డులకుగానూ పంచాయతీ నేపథ్యంలో మొత్తం 2366 పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు చెప్పారు. వీటిలో 200లోపు ఓటర్లున్న పోలింగ్ కేంద్రాలు 1700 ఉన్నాయని, 201-400 మధ్య ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు 652 ఉన్నాయని, 401 పైన ఓటరున్న పోలింగ్ కేంద్రాలు 14 ఉన్నాయని తెలిపారు. పోలింగ్ కేంద్రాల విషయంలో ఏవైనా అభ్యంతరాలుంటే తెలపాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. తదుపరి డిసెంబర్ 12వ తేదీన మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో జెడ్పీ సీఈవో యాదయ్య, డీపీవో సురేశ్, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణపై దృష్టిపెట్టాలి

- ఎస్సీ రావుల గిరిధర్

మొక్క నాటుతున్న ఎస్సీ గిరిధర్

ఆత్మకూర్, డిసెంబర్ 10: సమాజంలో రోజురోజుకు పెరిగిపోతున్న నేరాల నియంత్రణపై పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని వనపర్తి ఎస్సీ రావుల గిరిధర్ పేర్కొన్నారు. మంగళవారం వార్షిక తనిఖీలో భాగంగా ఆత్మకూర్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ సీఐ శివకుమార్, ఎస్సై నరేందర్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కను నాటి రికార్డులను పరిశీలించారు. అంతకుముందు విధినిర్వహణలో అంకితభావం ప్రదర్శించిన పోలీసులకు బహుమతులను అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో అమరచింత ఎస్సై సురేశ్ పలువురు పోలీసులు ఉన్నారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

గద్వాల రూరల్, డిసెంబర్ 10: మండలంలోని గోనుపాడులో నిర్వహ